క్లుప్తంగా

అధిక దిగుబడులు సాధించాలి



మాట్లాడుతున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: రైతులు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయ పద్ధతులను పాటించాలని ఏఓ మల్లేష్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని కొండాపురంలో మంగళవారం వ్యవసాయ సిబ్బందితో కలిసి ఏఓ రైతులకు పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాగులో పాటించాల్సిన మెలకువలను రైతులకు ఏఓ వివరించారు.

పండ్ల మొక్కలను సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, ఏపీఓ

కోడుమూరు రూరల్ : ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం అందజేస్తున్న పండ్ల మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం మండలంలోని 65మంది రైతులకు ఉపాధి పథకం కింద మంజూరైన 19,600 మామిడి, చీని, దానిమ్మ, టెంకాయ, నేరేడు మొక్కలను ఏపీఓ రమాదేవి, ఈసీ వెంకటేశ్వర్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పండ్ల తోటలు సాగు చేసుకునే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉచితంగా పండ్ల మొక్కలను అందజేస్తుందన్నారు. అదేవిధంగా రైతుల పొలాల్లో ఉపాధి కూలీలతో పాదులు తీయించి నాటించడం జరుగుతుందని, మొక్కల పెంపకానికి సంబంధించిన తడులకయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని ఎంపీడీఓ వివరించారు.

పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గడివేముల: మండల పరిధిలోని ఎల్‌కే తండాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నంద్యాల జిల్లా రోటరీ క్లబ్ అధ్యక్షులు కరుణ్మయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి దంపతులు మంగళవారం నోట్ పుస్తకాలు, పలకలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బిలావత్ కాలునాయక్, రోటరీ సభ్యులు, మునగాల మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

రేపు ఉయ్యాలవాడలో జగనన్న సురక్ష

ఓర్వకల్లు: మండలంలోని ఉయ్యాలవాడ, కన్నమడకల గ్రామాల్లో ఈ నెల 20న జగనన్న సురక్ష కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ శివనాగప్రసాద్ మంగళవారం తెలిపారు.

వర్షంతో వచ్చే సమస్యలు పరిష్కరించండి

కర్నూలు(రాజ్‌విహార్): వర్షాలు పడుతున్న కారణంగా విద్యుత్ సమస్యలు ఏర్పడే అవకాశాలున్నాయని, సరఫరాలో ఏర్పడే అంతరాయ సమస్యలను పర్కిరించాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఈ ఎం.ఉమాపతి ఆదేశించారు. మంగళవారం ఆయన స్థానిక విద్యుత్ భవన్ నుంచి కింది స్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం, గాలి, ఇతర సాంకేతిక సమస్య వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటాయన్నారు. ఈ సమస్యల కారణంగా బ్రేక్ డౌన్, ఫీడర్ డౌన్, ట్రిప్పింగ్స్, ఫ్యూజ్ ఆఫ్ కాల్, ఎగ్జిఫ్యూజ్ పొడవడం, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజ్ కాలిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. అంతరాయ సమస్యల వినియోగదారులు అసౌకర్యానికి గురవుతారని, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. వీటిపై నిర్లక్ష్యం వహిస్తే వినియోగదారులు ఇబ్బందులకు గురవుతారని, వారి నుంచి ఫిర్యాదులు వస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించడమే మన లక్ష్యమనే విషయాన్ని గుర్తించుకొని పని చేయాలని సూచించారు.

31న కలెక్టరేట్ ముట్టడి

కర్నూలు(రూరల్): ఈ నెల 31న కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ తెలిపారు. మంగళవారం పాతబస్తీలోని వివిధ కాలనీల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ వివిధ వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, నగర జనాభాకు అనుగుణంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ సమస్యను, పారిశుధ్య కార్మికుల కొరతను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 26న ఆదోని నుంచి ప్రారంభమయ్యే పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. 31 జరిగే కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ ఫలాలు

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



మహిళకు కుల ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు (న్యూటౌన్): ప్రజల వద్దకే పాలన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ గుర్తు చేశారు. సాంకేతిక సమస్యల మూలంగా సంక్షేమ పథకాలు అందని అర్హులను గుర్తించి న్యాయం చేయడంతోపాటు ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉన్నచోటే అందజేసేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగళవారం సాయంత్రం 40వ వార్డు సంతోష్‌నగర్‌లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో ఏ సర్టిఫికెట్ కావాలన్నా తహసీల్దార్ కార్యాలయాలు చుట్టూ రోజులు తరబడి తిరిగే పరిస్థితి ఉండేదని అన్నారు. జగనన్న పాలనలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అవసరాలను తెలుసుకుని వారికి సర్టిఫికెట్లను అందజేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు 638 మందికి కుల,ఆదాయ, బర్త్ సర్టిఫికెట్లను అందజేశామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గిప్సన్, సాంబ, సచివాలయ కన్వీనర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాకేజీకి అమ్ముడుపోయిన వ్యక్తి పవన్ కల్యాణ్...

చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీకి అమ్ముడుపోయిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ మండిపడ్డారు. ఇంతకుముందు రోజువారి ప్యాకేజీ అయితే ప్రస్తుతం సెవెన్‌డేస్ ప్యాకేజీ తీసుకుని తిరుగుతున్నాడని విమర్శించారు. జన్మభూమి కమిటీ పేరుతో ప్రజలను దోచుకున్నప్పుడు టీడీపీ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. పగలు బీజేపీతో, రాత్రి చంద్రబాబుతో కాపురం చేసే పవన్ కల్యాణ్‌ను ఏరకంగా చూడాలని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ వలంటీర్లపై వేసిన నిందలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బర్త్ సర్టిఫికెట్ ఇవ్వడం సంతోషం



మాకు పిల్లల పుట్టిన సర్టిఫికెట్లు ఎక్కడ ఇస్తారో తెలిసేది కాదు. అలాంటిది ప్రభుత్వం ఇప్పుడు మా ఇళ్లకే వలంటీర్ల ద్వారా పంపిస్తుంది. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా పుట్టిన సర్టిఫికెట్లు ఇస్తున్నారని మా వలంటీర్ చెప్పాడు. నా కుమారుడి బర్త్ సర్టిఫికెట్ కావాలని వలంటీర్‌కు చెప్పడంతో ఒక్క రూపాయ ఖర్చులేకుండ ఉచితంగా అందజేశారు. చాలా సంతోషంగా ఉంది.

– రాముడు, రైతు, పోలకల్

ఉచితంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్



ఇప్పుడు ప్రభుత్వం వలంటీర్లు, సచివాలయాలతో మా ఇళ్లకే వచ్చి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నారు. మేము ఈరోజు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఒకప్పుడు కార్యలయాల చుట్టూ తిరిగినా సమయానికి ధ్రువీకరణ పత్రాలు అందేవికావు. ఇప్పుడు జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నాం. ఎలాంటి డబ్బులు తీసుకోకుండ సర్టిఫికెట్లు ఉచితంగా ఇచ్చారు. చాలా ఆనందంగా ఉంది.

– నాగన్న, గ్రామస్తుడు పోలకల్

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు



గతంలో కుల ధ్రువీకరణ పత్రం తీసుకోవాలంటే రోజుల తరబడి తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రస్తుతం ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు స్వీకరించారు. కేవలం ఒక్క రోజులోనే కుల ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందించడం చాలా సంతోషంగా ఉంది.

– సుజాత, సంతోష్‌నగర్

సేవలు వేగంగా..



గతంలో ఏ ప్రభుత్వంలో ఇంటి వద్దకే వచ్చి ప్రభుత్వ సేవలు అందించలేదు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందించడం అభినందనీయం. కేవలం రెండు రోజుల్లోనే బర్త్ సర్టిఫికెట్ అందజేయడం సంతోషంగా ఉంది. ప్రభుత్వ సేవలు అభినందనీయం.

– మనోహర్‌రెడ్డి, స్థానికుడు, కర్నూలు

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉలిందకొండ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సుంకులమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజాలు చేసి మొక్కులు చెల్లించారు. ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. మహిళలను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించి బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని సూచించారు. తాగునీరు పైపులైన్ వేయించాలని, విద్యుత్ స్తంభాలు మార్చాలని, మురుగు కాలువలు నిర్మించాలని, సీసీ రోడ్లు వేయాలని స్థానికులు కోరాగా ఆయా సమస్యలను సకాలంలో పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికి మాత్రమే పథకాలు అందేవని, తమ ప్రభుత్వంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ అందుతున్నాయన్నారు. సంక్షేమ పాలన ఇలాగే సాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయ శారద, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, డిప్యూటీ మేయర్ రేణుక, ఎంపీటీసీ అనురాధ, సర్పంచ్ మాసేపోగు సుంకులమ్మ పాల్గొన్నారు.

నేడు హుండీ కానుకల లెక్కింపు

గూడూరు రూరల్: మండల పరిధిలోని కె.నాగలాపురంలో కొలువైన గ్రామ దేవత శ్రీ సుంకులాపరమేశ్వరీదేవి దేవాలయంలో హుండీ కానుకల లెక్కింపును బుధవారం చేపట్టనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు హుండీల లెక్కింపు మూడు, నాలుగు నెలలకు ఓమారు చేపడుతామని, బ్యాంకు, పోలీసుఅధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించనున్నామని తెలిపారు.

వర్షం కోసం పూజలు

గడివేముల: వరుణ దేవుడు కరుణించాలని గడివేముల, బూజునూరు గ్రామాల్లో ప్రజలు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడివేములలోని రజకులు గ్రామం నుంచి కుందూనది సమీపంలోని గంగమ్మ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బూజునూరు గ్రామంలోని ప్రజలు చందాలు వేసుకుని గంగమ్మదేవతతో పాటు గ్రామంలోని శివాలయం, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించి, జలాభిషేకం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

పాణ్యం: ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగ సుంకమ్మ సూచించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ భూపనపాడు గ్రామంలో అంగన్‌వాడీ వర్కర్ (ఓసీ), నెరవాడ హెల్పర్(బీసీ–సీ), పాణ్యం –2(ఓసీ) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పదవ తరగతి పూర్తి చేసిన 21 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సున్న స్థానిక వివాహితలు అర్హులన్నారు. 18 ఏళ్ల వయస్సున్న ఎస్సీ, ఎస్టీ వివాహితలు కూడా అర్హులేనన్నారు. ఇన్‌కం, క్యాస్ట్, నేటివిటీ, బర్త్ సర్టిఫికెట్లతో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు దరఖాస్తుకు జత చేసి ఈనెల 22న నంద్యాల సీడీపీఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఆయా పోస్టుకు..

గడివేముల: మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయలక్ష్మి మంగళవారం తెలిపారు. పదో తరగతి పాసై జనరల్ కేటగిరీలో అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలించాలి

- పాణ్యం నియోజకవర్గ బీఎల్‌ఓల శిక్షణలో జేసీ నారపురెడ్డి మౌర్య



మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

కర్నూలు(సెంట్రల్): ప్రత్యేక ఓటరు సవరణలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య బీఎల్‌ఓలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో స్పెషల్ సమ్మరీ రివిజన్–2024పై పాణ్యం నియోజకవర్గంలోని బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ బీఎల్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఎంతమంది ఓటర్లు ఉన్నారు, ఇంకా ఎంతమంది ఓటర్లుగా నమోదు కావాల్సి ఉందనే వివరాలను సేకరించాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఇల్లు లేనివారు, ట్రాన్స్‌జెండర్లు, సెక్స్ వర్కర్లను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. జిల్లాకు కొత్తగా ఓటరు కార్డులు వచ్చాయని, పోస్టాఫీసుల ద్వారా వాటిని ఓటర్లకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గోరుకల్లు ప్రాజెక్టు నిర్వాసితులు సుగాలి మెట్టలో నివాసం ఉండడంతో అక్కడ ఫారం–8 ద్వారా ఓటు హక్కు కల్పించాలన్నారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1,500 మంది మాత్రమే ఓటర్లు ఉండాలని, అంతకంటే ఎక్కువగా ఓటర్లు ఉంటే వారిని రెండు కిలో మీటర్ల పరిధిలో ఉన్న కేంద్రానికి బదిలీ చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, ఓర్వకల్లు, కల్లూరు, గడివేముల, పాణ్యం తహసీల్దార్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

కోడుమూరు: మండలంలోని అల్లినగరం గ్రామ సమీపంలోని హంద్రీనదిలో లద్దగిరి, అల్లినగరం గ్రామానికి చెందిన ఏడుగురు పేకాట ఆడుతుండగా సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు కోడుమూరు ఎస్‌ఐ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. పేకాటరాయుళ్ల నుంచి రూ.13,500, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

మహిళలు పాడి సంపదపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

సి.బెళగల్: పాదుపు మహిళలు పాడి సంపదపై దృష్టి సారించాలని సి.బెళగల్ పశువైద్యుడు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో వైకేపీ ఏపీఎం వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల మహిళా సమైఖ్య (ఎంఎంఎస్) సమావేశానికి ఆయన హాజరయ్యారు. మహిళలు పశు సంరక్షణ, పెరటి కోళ్ల పెంకం తదితర ఆదాయ వనరుల సృష్టి అంశాలపై ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. బ్యాంక్‌ల ద్వారా పొందే రుణాలతో బర్రెలు, ఆవులు, గొర్రెలు, మేకలు కోళ్ల పెంపకం చేపడితే ఆదాయం సమకూర్చుకుంటారన్నారు. అనంతరం రుణాల వినియోగం, చెల్లింపులపై ఏపీఎం, సీసీలు మహిళలకు వివరించారు.



రెండు రోజుల క్రితం వర్షం కురవడంతో కళకళలాడుతున్న పత్తిపైరు

పంటలకు జీవం పోస్తున్న వర్షాలు!

కోడుమూరు రూరల్ : మండలంలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ కింద సాగు చేసిన పంటలకు జీవం పోస్తున్నాయి. గత నెల రోజుల కిందట కురిసిన వర్షాలకు రైతులు పత్తి, కొర్ర, వేరుశనగ, కంది, పొద్దుతిరుగుడు తదితర పంటలను సాగు చేశారు. అయితే అప్పటి నుంచి అడపదడపా వర్షాలు తప్పా ఇంతవరకు భారీ వర్షాలు కురియకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల సాగు చేసిన పంటలకు మేలు జరుగుతుండగా, మండలంలోని వెంకటగిరి, గోరంట్ల, లద్దగిరి, ప్యాలకుర్తి, కొత్తూరు గ్రామాల్లో రైతులు ఎర్ర నేలల్లో కంది సాగుకు అనుకూలమని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు మంచి చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం



పోలకల్‌లో మహిళకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



పులకుర్తిలో మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

సి.బెళగల్: పేదలకు మంచి చేయాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో ఎంపీడీఓ రాముడు, తహసీల్దార్ శేషఫణి, ఈఓఆర్డీ సందీప్ అధ్యక్షతన స్థానిక సంత బజార్ ఆవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రలందరి మనోభావాలను గౌరవిస్తూ పేదల ఇళ్ల వరకు అధికార యంత్రాంగాన్ని చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెందుతుందని అన్నారు. ఎంపీపీ బొంతల మునెప్పతో కలిసి 642 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

గూడూరు రూరల్: ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మునగాలలో మంగళవారం జగన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జగనన్న సురక్ష కింద 11 రకాల సేవలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు గోపాల్, రామాంజనేయులు, నరసింహారెడ్డి, రాముడు, ముగ్బుల్, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీఓ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. మండలంలోని పులకుర్తిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్‌తో కలిసి 792మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తున్న జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించి ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మంజుల, డిప్యూటీ తహసీల్దార్ రామాంజినేయులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇమ్మానేయులు, వైఎస్సార్‌సీపీ నేతలు సత్యారెడ్డి, నాగేంద్ర, లక్ష్మన్న, గోపాల్, శంకర్, ఆనంద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ధ్రువపత్రాలు

- మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి



ఉప్పలపాడులో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ఓర్వకల్లు: అర్హులందరికీ ధ్రువ పత్రాలను అందజేయడమే సురక్ష ఉద్దేశమని కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పలపాడు, బ్రాహ్మణపల్లె గ్రామ సచివాలయల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పలపాడులో మార్కెట్ యార్డు చైర్మన్‌తో పాటు ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, సచివాలయ మండల కన్వీనర్ లోటర్ బాషా హాజరై పలువురికి ధ్రువ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివనాగప్రసాద్, సర్పంచులు జయభారతమ్మ, కృష్ణవేణమ్మ ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, సౌజన్య, వీఆర్‌ఓలు జనార్దన్, గోపికిషన్ స్థానిక నాయకులు నాగేశ్వరరెడ్డి, హరినాథ్‌రెడ్డి, దస్తగిరి, మధు, రామేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం: మండల పరిధిలోని భూపనపాడు గ్రామంలో సర్పంచ్ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష సదస్సులో ఎంపీడీ దస్తగిరి పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సంధ్యారాణి, సచివాలయాల మండల కన్వీనర్ గుద్దెటి సుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు సర్టిఫికెట్ అందిస్తున్న అధికారులు

గడివేముల: మండల పరిధిలోని కొరటమద్ది గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ నాగేశ్వరరెడ్డి పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అబ్దుల్ ఖాలీక్, ఏపీఓ వెంకట రమణ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఖాతాలకే సంక్షేమ ఫలాలు



మారుతీనగర్‌లో స్థానికుడికి సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు (న్యూటౌన్): మధ్యవర్తులతో ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలను లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకే చేరవేస్తున్నామని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కర్నూలు నగరంలోని మారుతీనగర్‌లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించి సంక్షేమ క్యాలెండర్‌ను అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. టీడీపీ ప్రభుత్వం చేసిన అవినీతి, జన్మభూమి కమిటీల పేరుతో జరిగిన దోపిడీ నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో టీడీపీ నాయకులంతా పక్క రాష్ట్రాల్లో దాక్కుంటే వలంటీర్లు తమ ప్రాణాలు, కుటుంబాలను సైతం లెక్కచేయకుండా ఫీవర్ సర్వేలతో సేవలందించారన్నారు. అలాంటి వలంటీర్లను అభినందించాల్సిందిపోయి బురదజల్లడం తగదన్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గిప్సన్, సాంబ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

- ఎంపీపీ వెంకటేశ్వరమ్మ



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వరమ్మ

కర్నూలు (న్యూటౌన్): అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎంపీపీ ధర్మవరం వెంకటేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం జెడ్పీలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం టీడీపీ సర్పంచులు మాట్లాడుతూ పక్షపాతం చూపుతూ తమ గ్రామాలకు నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. స్పందించిన ఎంపీపీ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తున్న తమ ప్రభుత్వంపై అభాండాలు వేయడం తగదన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఒక్కో ఎంపీటీసీకి రూ.3 లక్షలు ఇస్తే టీడీపీకి చెందిన సర్పంచులు తీర్మానాలు ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. బీ.తాండ్రపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెండు సచివాలయాలకు రూ.40 లక్షల నిధులిస్తే టీడీపీ సర్పంచ్ జయన్న తీర్మానం ఇవ్వలేదన్నారు. బసవాపురం గ్రామాభివృద్ధికి రూ.40 లక్షలు ఎంపీ నిధులు, రూ.20 లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులిస్తే టీడీపీ సర్పంచ్ కురువ గిడ్డయ్య తీర్మానం ఇవ్వలేదన్నారు. ఏనాడూ తమ గ్రామానికి నిధులు ఇవ్వాలని అడగకపోవడంతో పాటు ఇచ్చిన నిధులను కూడా వాడుకోకుండా ప్రభుత్వంపై నెట్టడం సరికాదన్నారు. దిన్నెదేవరపాడు జగన్నాథగట్టుపై తాగునీటి బోరు పక్కన ఎర్రమట్టి అక్రమ తవ్వకాలను అరికట్టాలని ఎంపీటీసీ బోయ మద్దిలేటి, సర్పంచ్ మాధవస్వామి సభ దృష్టికి తెచ్చారు. బీ తాండ్రపాడు గ్రామంలో ఇంటింటికి బియ్యం పంపిణీ సక్రమంగా సరఫరా చేయడం లేదని సర్పంచ్ జయన్న, ఎంపీటీసీ సభ్యుడు మద్దిలేటి సభ దృష్టికి తీసుకువచ్చారు. రూరల్ తహసీల్దార్ ఆర్ శివరాముడు స్పందిస్తూ ఎర్రమట్టి అక్రమ తవ్వకాలపై మైనింగ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి వెళ్లి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని, ఇంటింటికి బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో కర్నూలు వైస్ ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ అజాంఖాన్, ఈఓఆర్డీ నాగేశ్వర్‌రెడ్డి, పీఆర్ ఏఈ రవిమోహన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రంగస్వామి పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ల జాబితా పరిశీలన

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

కర్నూలు(సెంట్రల్) : ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. మంగళవారం రాత్రి విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎలక్ట్రోల్ రోల్‌లో రెండు శాతం కంటే ఎక్కువ డిలిషన్స్ ఉండకుండా చూడాలన్నారు. ప్రతి దరఖాస్తును ఈఆర్వోలు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. జిల్లా నుంచి కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ ఒకే ఇంట్లో పది కంటే ఎక్కువ మంది ఉన్న ఓటర్ల శాతాన్ని సవరించామన్నారు. ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల లిస్ట్ స్వచ్ఛీకరణ చేస్తారన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, అనురాధ, రమ, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.